పిలాతు పది తప్పిదములు

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

పిలాతు అనే పేరుకు అర్థం లేదు. పొంతి లేకా Pontius అనేది గవర్నర్ కు ఒక బిరుదు. పిలాతు యూదుడు కాదు. కాని, ధనమిచ్చి రోమా పౌరసత్వాన్ని కొన్నవాడు.

ఒకే రోజు పిలాతు పది తప్పిదాలు చేశాడు. అవి ఏంటంటే?

1. *ప్రతి ప్రశ్న కు సమాధానమైన క్రీస్తు ను పిలాతు ప్రశ్నించాడు:*

   మార్కు 15:2 **పిలాతు యూదులరాజువు నీవేనా**? అని ఆయన నడుగగా ఆయన నీవన్నట్టే అని అతనితో చెప్పెను.

   పాత్ర కుమ్మరిని ప్రశ్నించడమా ?

2. *రాజులకు రాజైన క్రీస్తును ఈ లోకం లో ఒక చిన్న రాజు దగ్గరకు విచారణ పేరుతో (హేరోదు వద్దకు) పంపించాడు:*

   లూకా 23: 7 ఆయన హేరోదు అధికారము క్రింద ఉన్న ప్రదేశపు వాడని తెలిసికొని హేరోదునొద్దకు ఆయనను పంపెను.

   దోషిని కోర్టుల చుట్టు తిప్పినట్టు మరో చోటికి పంపటమా?

3. *సత్యమైన క్రీస్తునే సత్యమనగా ఏమి? అని ప్రశ్నించాడు:*

   యోహాను 18:38 అందుకు పిలాతు **సత్యమనగా** ఏమిటి? అని ఆయనతో చెప్పెను.

   అమ్మను అమ్మా అంటే ఏంటి అని అడగటమా?

4. *నిన్ను విడుదల చేయుటకు నాకు అధికారము కలదనియు, నిన్ను సిలువవేయుటకు నాకు అధికారము కలదనియు నీ వెరుగవా? అని ప్రశ్నించెను:*

   పరలోకంలో భూలోకంలో సర్వాధికారి అయిన క్రీస్తును నిన్ను విడిపించే అధికారం నాకుందని గొప్పలు పోయాడు.

యోహాను 19:10 కనుక పిలాతు నాతో మాటలాడవా? **నిన్ను విడుదల చేయుటకు నాకు అధికారము కలదనియు, నిన్ను సిలువవేయుటకు నాకు అధికారము కలదనియు నీ వెరుగవా**? అని ఆయనతో అనెను.

అధికారపు మత్తులో అధికారమిచ్చిన క్రీస్తు వద్దనే గొప్పలు పోవడమా?

5. ***దేవున్ని శిక్షించుటకు శత్రువులు మిత్రులైనారు:***

క్రీస్తు ను సిలువ వేయడానికి ఆ రోజే urgent గా హేరోదు తో స్నేహం చేశాడు.

లూకా 23:12 అంతకు ముందు **హేరోదును, పిలాతును ఒకనికొకడు శత్రువులై యుండి ఆ దినమునే యొకనికొకడు మిత్రులైరి**.

ఈ లోక స్నేహం దేవునితో విరోధమని తెలిసే స్నేహమా?

కైసరునకు స్నేహితుడు:

యోహాను 19:12 ఈ మాటనుబట్టి పిలాతు ఆయనను విడుదల చేయుటకు యత్నము చేసెను గాని యూదులు నీవు ఇతని విడుదల చేసితివా కైసరునకు స్నేహితుడవు కావు; తాను రాజునని చెప్పుకొను ప్రతివాడును కైసరునకు విరోధముగా మాటలాడుచున్నవాడే అని కేకలువేసిరి.

ఈ వాక్యంలో మనకు అర్థమయ్యేది ఏమిటంటే పిలాతుకు విడిపించే అధికారం లేదు అని.

6. ***భార్య వర్తమానాన్ని తిరస్కరించడం:***

మత్తయి 27:19 అతడు న్యాయపీఠము మీద కూర్చుండియున్నప్పుడు **అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు;** ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను.

భార్య బాధపడిన పరవాలేదు. జనులను సంతోషపెట్టాలనే మనసేనా?

7. ***పిలాతు జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై వారికి బరబ్బను విడుదలచేసి యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను :***

మార్కు 15:15 దేవుని సంతోష పెట్టవలసిన వ్యక్తి మనుష్యులను సంతోషపెట్టే మనస్సు కలిగి అలాంటి నిర్ణయాలు తీసుకున్నాడు.

జనులను సంతోష పెట్టడానికై నీతిమంతుని కూడా కొరడాలతో కొట్టి సిలువ వేయ నప్పగిస్తావా?

8. *బరబ్బను విడిపించే ప్రయత్నం చేయుట:*

మత్తయి 27:26 అప్పుడతడు వారు కోరినట్టు బరబ్బను వారికి విడుదల చేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను.

క్రీస్తు తప్పించుకోకుండా బరబ్బను విడుదల చేయించటమా?

క్రీస్తును సిలువకు అప్పగించుటకై బరబ్బను విడిపించే ప్రయత్నం చేసి సఫలమయ్యాడు.

9. *కొరడాలతో కొట్టించుటకు, సిలువకు అప్పగించుటకు చేతులు కడుగు కొనుట:*

మత్తయి 27:24 పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తనవలన ప్రయోజనమేమియు లేదని గ్రహించి, నీళ్లు తీసికొని జనసమూహము ఎదుట **చేతులు కడుగుకొని** ఈ నీతిమంతుని రక్తమునుగూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను.

తాను చేసినది తప్పు అని తెలిసిన పైకి నీతిమంతునిగా కనబడ డానికి నీళ్ళతో చేతులు కడుగు కొన్నాడు.

యాజకుడు చేతులు కడుగుకున్నట్లు చేతులు కడుగుకోవడమా?

10. *పై విలాసం వ్రాయించాడు:*

క్రీస్తును ఎగతాళి చేయటానికి పై విలాసాన్ని వ్రాయించాడు.

యోహాను 19:19 మరియు పిలాతు యూదులరాజైన నజరేయుడగు యేసు అను పైవిలాసము వ్రాయించి సిలువ మీద పెట్టించెను.

యూదుల రాజుగా పుట్టిన వాడు ఎక్కడున్నాడు అని జ్ఞానులు వెదుకుతూ వేసిన ప్రశ్నకు జవాబున్నట్లుగా యూదుల రాజైన నజరేయుడగు యేసు అని హాస్యాస్పదమైన విలాసం వ్రాయించడమా?

- *అబ్రాహాము మెల్కీసెదెకుకు దశమ భాగం ఉన్నంతలో ఇచ్చారు. (ఆది 14:21)*
- *యాకోబు జీతం పది సార్లు మారింది. (ఆది31:41)*
- *మోషే ఇగుప్తు మీదికి పది తెగుళ్లు పంపించాడు. (నిర్గమ 9:14)*
- *ఇశ్రాయేలీయులు దేవునిని పది మారులు శోధించారు. (సంఖ్యా 14:22)*
- *దేవుడు పది ఆజ్ఞలు మోషేకు ఇచ్చారు. (నిర్గమ 34:28)*
- *ఆహాజు సూర్య గడియారం పది మెట్లు వెనుకకు నడిచింది. (2 రాజులు 20:11)*

- *దానియేలు పది దినముల వరకు మమ్మును పరీక్షింపుము. (దాని 1:12)*
- *పరీక్షించిన తరువాత వారు పది అంతల శ్రేష్ఠులని తెలియబడెను. (దాని 1:20)*
- *పది దినములు శ్రమ కలుగును. (ప్రక 2:10)*
- *ఆదాము హవ్వలు ఒక తప్పు చేసి ఏదేను తోట నుండి బయటకు వెళ్ళగొట్టబడ్డారు.(ఆది 3:24)*
- *మోషే కాని మాట పలికి బండను కొట్టినందుకు వాగ్దాన దేశంలో ప్రవేశించలేకపోయారు.*

పిలాతు పది తప్పులు ఒకే రోజు చేశాడు? మరి తన పరిస్థితి ఏంటి?

మనం రోజుకు ఎన్ని తప్పులు చేస్తున్నాం? మన పరిస్థితి ఏంటి ? చేసిన తప్పులు సరిదిద్దుకోవటానికి, తప్పులు చేయకుండా ఒక మంచి చోటు మందిరం. ఒక మంచి సమయం లెంట్. అలా చేయటానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయం చేయును గాక!

ఆమెన్...! ఆమెన్...! ఆమెన్...!

యూదులరాజైన నజరేయుడగు యేసు

Jesus Of Nazareth, The King Of The Jews.